RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

ఆదివారం 23 నవంబర్ 2025

quicktodaynews.com



## లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ రద్దు చేయాలి

**సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్.**

**సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన.**




**మహబూబాబాద్ నవంబర్ 22(క్విక్ టుడే న్యూస్):**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల నిరసనలను పెడచెవిన పెట్టి విడుదల చేసిన లేబర్ కోడ్ అమలు నోటిఫికేషన్ ను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నెహ్రూ సెంటర్ లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సంపద సృష్టించే కార్మికులను కట్టు బానిసలుగా మార్చేందుకు బిజేపి ప్రభుత్వం తహతహలాడుతుందని విమర్శించారు. గత ఐదు సంవత్సరాలుగా కార్మిక వర్గం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఆందోళనలు నిర్వహిస్తున్న కార్మిక సంఘాలతో చర్చించకుండా ఏకపక్షంగా లేబర్ కోడ్ లను అమలు చేయాలని రూల్స్ నిర్ణయించి నోటిఫికేషన్ విడుదల చేసిందని విమర్శించారు. పెట్టుబడిదారులకు, కార్పొరేట్ శక్తులకు లాభాలు మరింత దోచి పెట్టే కుట్ర పూరితమైన చర్యగా ఉందని వెంటనే నోటిఫికేషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు, పట్టణ కన్వీనర్ కుమ్మరికుంట్ల నాగన్న, నాయకులు కోటేశ్వరరావు, శంకర్, బిచ్చా, ఇసూబ్, మంగిలాల్, శ్రీరాములు, షాహిద్, వెంకన్న, యాకన్న, వీరన్న, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రంథాలయాన్ని ప్రారంభించిన

**సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్, ఐఆర్ఎస్ సుధాకర్ నాయక్**

**నారాయణఖేడ్,నవంబర్ 22, (క్విక్ టుడే న్యూస్):**




నారాయణఖేడ్ మండల పరిధిలోని పీర్ల తండా పంచాయతీలోని కింది తండాలో శనివారం సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం మరియు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినందున గ్రంథాలయాన్ని ప్రారంభించిన, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి. ఐఆర్ఎస్ సుధాకర్ నాయక్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కూడా ఈ ఫౌండేషన్ సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పుడు మండలం గిరిజన ప్రాంతం కింద తండా నందు అనేకమంది విద్యార్థులు చదువుతున్నారని, ఈ తండా లకు గ్రంథాలయం అవసరమని సర్వోదయ ఫౌండేషన్ సంస్థకు అడగగానే ఏర్పాటు చేసినందుకు సర్వోదయ ఫౌండేషన్ సంస్థ మేనేజ్మెంట్ సభ్యులందరికీ ఎస్పీ విద్యార్థులు యువత తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే మీ సేవలు ప్రతి ఒక్క పేద విద్యార్థులకు పేద ప్రజలకు అందించాలని దానికి మా సహకారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, సుధాకర్ నాయక్ ఐఆర్ఎస్, డిఎస్పి.వెంకట్ రెడ్డి. సిఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై. శ్రీశైలం మరియు సర్వోదయ ఫౌండేషన్ చైర్మన్,జీవుల నాయక్ మాజీ ఎంపీపి ఈశ్వరప్ప,ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు, సిద్ధారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,అశోక్ పాటిల్, బీ. రాజు,రజినీకాంత్,రాజు గౌడ్, శివ,సంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో రక్తదాన శిబిరం




**నారాయణఖేడ్,నవంబర్ 22,క్విక్ టుడే న్యూస్):**

స్వేరోస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరియు నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ సహకారంతో మాజీ అడిషనల్ డీజీపీ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రేపు అనగా 23-11-2025 ఆదివారం ఉదయం 10 గంటలకు జరుగబోయే రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సింది గా నారాయణ ఖేడ్ బ్లడ్ డోనర్స్ సభ్యులు బంగార్రాజు నాయక్, స్వేరోస్ నెట్వర్క్ నారాయణ ఖేడ్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాము స్వేరో తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ బ్లడ్ డోనర్స్ వ్యవస్థాపకుడు ముజాహెద్ చిస్తీ,బంగార్రాజు,రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# పేద కుటుంబాల సొంతింటి కల నెరవేర్చడం ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్ టి ఏ అథారిటీ నెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి**

**మేడ్చల్ నవంబర్ 22(క్విక్ టుడే న్యూస్):**

మేడ్చల్ నియోజకవర్గంలోని తూంకుంట మున్సిపాలిటీ హకీంపేట్ లో ఉల్లి మంజుల,శ్రావణ్ కుమార్ దంపతులకు మంజూరైన రూ.5 లక్షలతో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, హాజరై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆర్టీఏ అథారిటీ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్ తో పాటు ఇందిరమ్మ కమిటీ సభ్యులు,తదితర నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ అశోక్,హౌసింగ్ ఏఈ కమలాకర్,మున్సిపల్ మేనేజర్ శ్రావణ్ కుమార్ ,గుండ్లపోచంపల్లి,అలియాబాద్ మున్సిపాలిటీల కాంగ్రెస్ అధ్యక్షులు సాయిపేట్ శ్రీనివాస్, అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేశ్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు యాప్కి శంకర్ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాజబోయిన శ్రీనివాస్ యాదవ్,వజ్జల శేశాంత్,మహమ్మద్ జాఫర్,పారనంది కృష్ణ,పారనంది బాల్ రాజు,మాజీ సర్పంచ్ ఎద్దు నాగేశ్ యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ తుంకి బిక్షపతి,మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేశ్,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కత్తి రమేశ్,మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి తిగుళ్ల మురళి గౌడ్,కిసాన్ సెల్ అధ్యక్షులు పిన్నింటి ధర్మారెడ్డి,మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మోత్కుల మల్లేష్ యాదవ్,ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు టిఆర్ రవిందర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి తిగుళ్ల దర్శన్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిక్షపతి,గట్టు ప్రదీప్ కుమార్,నర్సింగ్ రావు,రామిడి శశిధర్ రెడ్డి,మిర్యాల్ కార్ సాయి కుమార్,నక్క మల్లేష్ గౌడ్,తాడెం శ్రీకాంత్,వినోద్,పనగట్ల శ్రీనివాస్ రెడ్డి,కేశవులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్, మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం పేద ప్రజలకు సొంత గృహం అందించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి,రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా ఇంఛార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, సహకారంతో మేడ్చల్ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయినందుకు ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇప్పటికే కొన్ని ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహ ప్రవేశాలు నిర్వహించామని,మిగిలిన ఇళ్ల పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.లబ్ధిదారుల బిల్లులు సమయానికి చెల్లించేందుకు అధికారులు కృషి చేస్తున్నారని వెల్లడించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ఇల్లు కట్టించి అందజేయడం ప్రజా ప్రభుత్వ బాధ్యతగా కొనసాగుతుందని హామీ ఇచ్చారు



# సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం ఐక్యత

**ఈ కార్యక్రమ ముఖ్య అతిథి మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు డాక్టర్ అనిల్ సుక్దేవరావు బోండేబి.**

**జిల్లాలో ఎన్టీఆర్ స్టేడియంలో సర్దార్ఏ150 యూనిటీ మార్చ్ ను ప్రారంభించిన మహారాష్ట్ర ఎంపీ, జిల్లా కలెక్టర్.**









**మహబూబాబాద్ నవంబర్ 22క్విక్ టుడే న్యూస్):**

మహబూబాబాద్ జిల్లాలో కేంద్రంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషితోనే దేశం నేటికీ ఐక్యతతో ఉందని మహారాష్ట్ర రాజ్యసభ సభ్యులు అనిల్ సుక్దేవరావు బోండే అన్నారు.శనివారం జిల్లాలోని ఎన్టీఆర్ స్టేడియం ప్రాంగణంలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మై భారత్, ఎన్ఎస్ఎస్, ఎన్సిసి సంస్థల ఆధ్వర్యంలో సర్దార్ఏ150 ఐక్యత పాదయాత్రను ఎన్టీఆర్ స్టేడియం నుండి కోర్టు సెంటర్ వరకు నిర్వహించారు.ఈ సందర్భంగా ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజ్యసభ సభ్యులు అనిల్ సుగ్దేరావు బొండే, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పి సుధీర్ రామ్నాథ్ కేకన్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, పూలమాలవేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ భారతదేశ భిన్నత్వంలో ఏకత్వం, విడివిడిగా ఉన్న భారతదేశంలో ఏకతాటిపై నడిపించిన గొప్ప మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన కొనియాడారు. భారతీయులమంతా స్వదేశీ వస్తువులనే ఉపయోగించాలని, పటేల్ అనుసరించిన దృఢ సంకల్పాన్ని నేటి యువతరం వారి అడుగుజాడల్లో నడవాలని, చెడు వ్యసనాలు మరియు డ్రగ్స్ మహమ్మారికి దూరంగా ఉండాలని వారు పిలుపునిచ్చారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత దేశంలో స్వేచ్ఛ కోసం తపించేవారని, ఎన్ని భాషలు మాట్లాడిన ఎన్ని ప్రాంతాలు ఉన్న మనమందరం ఒకటేనని చాటి చెప్పేవారని వివరించారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత కూడా సంస్థానాలుగా విడివిడిగా ఉన్న దేశాన్ని ఒక్కటి చేయడంలో సర్దార్ పటేల్ కృషి చేశారన్నారు. భారత దేశ ప్రజల్ని చైతన్యపరిచి ఏకతాటిపై నడిపించిన మహనీయుడని కొనియాడారు. ప్రజలు ఆయన ఆశయ సాధన కోసం పని చేయాలన్నారు.అలాగే ఆత్మ నిర్భర్భారత్ ప్రతిజ్ఞ చేయించారు, అనంతరం మొక్క నాటి నీరు పోసి, జెండా ఊపి పాద యాత్రను ప్రారంభించారు,ఈ కార్యక్రమంలో మేరా యువభారత్ వరంగల్ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చింతల అన్వేష్, సూపరిండెంట్ బానోతు దేవిలాల్, డివైఎస్ఓ, ఓలేటి జ్యోతి డిఐఈఓ మదార్, మున్సిపల్ కమిషనర్ రాజేశ్వర్, ఎమ్మార్వో రాజేశ్వరరావు, డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్, ప్రభుత్వంచే నామినేట్ చేయబడ్డ మెంబర్స్ సింగారపు సతీష్ , తాడపూర్ణ చందర్, ప్రేమ్ రాయుడు మై భారత్ వాలంటీర్లు, బానోతు వీరన్న నాయక్, బాదావత్ సురేష్ నాయక్, వెల్దండ సురేష్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ విజయ, మహిళా సంఘ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, సుమారు 1500 మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సామూహిక వందేమాతర గీత ఆలాపన

**సంగారెడ్డి, నవంబర్ 22 క్విక్ టుడే న్యూస్):**




సదాశివపేట పట్టణంలో ఉత్సవ కమిటీ విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నాడు వందేమాతర గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సామూహిక వందేమాతర గీత ఆలాపన గాంధీ చౌక్ దగ్గర నిర్వహించారు. తథానంతరం బసవేశ్వర మందిరము సమావేశ మంటపము లో నష ముక్త్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అనిల్ మహేందర్ కార్, విశిష్ట అతిథిగా స్థానిక సీఐ వెంకటేశం ముఖ్య వక్తగా అంజి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నేటి యువత దురలవాట్ల బారిన పడకుండా ఏ విధంగా నడుచుకోవాలి అనే దాని మీద సమావేశంలో పాల్గొన్న పట్టణంలోని వివిధ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ముఖ్యఅతిథి అనిల్ మాట్లాడుతూ గతంలో కంటే టెక్నాలజీ ఇప్పుడు చాలా అప్డేట్ గా ఉంది అని దానిని తమకు అవసరమైన రీతిలో వాడుకుంటూ అనవసరమైన దాన్ని వదిలేస్తూ ముందుకు సాగాలని సూచించారు. పట్టణ సీఐ వెంకటేశం మాట్లాడుతూ నేటి యువత సోషల్ మీడియా కి బానిస అయ్యి రకరకాల సైబర్ క్రైమ్ లకు బలి అవుతున్నారు అని, వాటి వల్ల వచ్చే అనర్ధాలు, వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మైనర్లు అయిన విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండాలని వారికి సూచించారు. తెలిసి తెలియక సోషల్ మీడియాలో వివిధ ప్లాట్ ఫామ్ ల వల్ల ఏ విధంగా నష్టపోతున్నారు అనే దాని పైన సవివరంగా ఆయన విద్యార్థులకు చెప్పారు. ముఖ్య వక్తయినా అంజి రెడ్డి నేటి సమాజంలో యువత జాగ్రత్తగా మెదులుకోవాలని, తమ గురువులు చెప్పే విషయాలను శ్రద్ధగా వినాలని, రాబోవు కాలంలో తమ ఏ విధంగా ఉండాలనేది విద్యార్థి దశలో ఇప్పుడే నిర్ణయించుకొని తదనుగుణంగా ప్రణాళిక రూపదిద్దుకొని దానికనుగుణంగా చదువు పైన శ్రద్ధ చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు, పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలకు, వివిధ పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు, అధ్యాకులకు, పవన్ గౌడ్ ధన్యవాదాలు తెలపారు. ఇంకా ఈ కార్యక్రమంలో పట్టణంలోని వివిధ సంఘాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.